వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి నాబార్డు విశేష కృషి

- టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య
- రాగన్నగూడలో నాబార్డు రంగారెడ్డి జిల్లా క్లస్టర్ కార్యాలయం ప్రారంభం

రాగన్నగూడలో నాబార్డు క్లస్టర్ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, పక్కన నాబార్డు సీజీఎం సుశీల చింతల

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 5 : గ్రామీణాభి వృద్ధికి, రైతులకు వ్యవసాయ రుణాలం దించడంలోనూ నాబార్డు విశేష కృషి చేస్తున్న దని టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, నాబార్డు సీజీఎం సుశీల చింతల అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూ డలో ఏర్పాటు చేసిన నాబార్డు రంగారెడ్డి జిల్లా క్లస్టర్ కార్యాలయాన్ని గురువారం వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రంగా రెడ్డి, వికారాబాద్, మేడ్చెల్, హైదరాబాద్ జిల్లాలకు సంబంధించిన రైతులకు నాబార్డు సేవలందించడానికి రాగన్నగూడలో క్లస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్లస్టర్ కార్యాలయం ద్వారా రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్(ఆర్ఐడీఎఫ్)ను అందజేసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు ఎన్‌జీవోస్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతు ఉత్పత్తి సంఘాలు, సహకార సంఘాలకు రుణాలు అందిస్తామన్నారు. క్లస్టర్ కార్యాలయం ద్వారా అందించే వ్యవసాయ సేవలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో నాబార్డు డీజీ ఎం శ్వేతా సింగ్, ఆర్‌బీఐ ఏజీఎం లక్ష్మీశ్రావ్య, క్లస్టర్ కార్యాలయ డీడీఎం అఖిల్ పున్న, హర్ష రాఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

9న ఐటీఐ జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 5: షాద్‌న గర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 9న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఉదయం 10గంటలకు అప్రెంటిస్ పిప్ మేళా ప్రారంభమవుతుందని, ఐటీఐ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌న గర్ జిల్లాలోని అర్హులైన విద్యార్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లను తీసుకరావాలని పేర్కొన్నారు. ముందుగా www.apprenticeshipindia.org వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు షాద్‌నగర్ ఐటీఐ ట్రైనింగ్ ఆఫీ సర్ అజయ్‌కుమార్‌ను 9849244030, 7416475164 నంబర్లలో సంప్రదించా లని ఆయన పేర్కొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా 'వాంతార'

సిటీబ్యూరో, సెప్టెంబర్ 5(నమస్తే తెలం గాణ) : వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా గుజరాత్‌లోని వాంతార పనిచేస్తుందని సీఈవో వివాన్ కరాణి తెలిపారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ఓ ప్రక టనలో గ్రీన్స్ జువాలజికల్ రెస్క్యూ, రీహా బిటేషన్ సెంటర్‌గా దాదాపు 2వేల వన్యప్రా ణులను సంరక్షిస్తున్నట్లుగా వివరించారు. రాధాకృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ఎలిఫెంట్ క్యాంప్ ద్వారా 3500 ఎకరాల్లో దాదాపు 2వేల మంది ఉద్యో గులు కలిసి ఏనుగులకు సేవలు అందిస్తున్న ట్లుగా పేర్కొన్నారు. ఈ క్రమంలో కరువు కాటకాల్లో చిక్కుకున్న నమీబియా అటవీ ప్రాణాలను సంరక్షించేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా తెలిపారు.

పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

కాలం చెల్లిన మందులు.. అస్తవ్యస్తంగా రికార్డులు

- డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలో బయటపడిన అవకతవకలు
- విధులకు సక్రమంగా హాజరుకాని డాక్టర్ బుచ్చిబాబుపై బదిలీ వేటు
- వైద్య సిబ్బంది వద్ద కమీషన్లు తీసుకుని తప్పుడు సమాచారం అందించారని ఆయనపై ఆరోపణలు
- పూర్తిస్థాయి విచారణకు ఆదేశించిన డీఎంహెచ్‌వో డాక్టర్ పాల్వన్‌కుమార్

పెద్దేముల్ పీహెచ్‌సీ ఫార్మసీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో పాల్వన్‌కుమార్

పెద్దేముల్, సెప్టెంబర్ 5 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవందించేందుకు విస్తృత తనిఖీలు చేపడుతు న్నామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పాల్వన్‌కు మార్ తెలిపారు. గురువారం పెద్దేముల్ పీహె చ్‌సీని డీఎంహెచ్‌వో ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఫార్మసీ, మెడికల్ ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం డీఎంహె చ్‌వో మాట్లాడుతూ. పెద్దేముల్‌లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు రావడంతో తని ఖీలు చేపట్టామన్నారు. ప్రస్తుతం ఆయన్ను ఇక్కడి నుంచి మార్చామని, అదేవిధంగా జిల్లాలో మొత్తం 8 మందిని మార్చినట్లు తెలి పారు. ప్రస్తుతం పెద్దేముల్ పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రవీంద్రయాదవ్ ఉంటారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఫార్మసీలో స్టాక్ రికార్డులను పరిశీలించారు. సుమారు ఏడాది నుంచి రిజిస్టర్లు సరిగ్గా రాయడం లేదని ఫార్మాసిస్ట్ పల్లవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 నెలలుగా స్టాక్ ఎంట్రీ లేదని? మెడికల్ ఆఫీసర్‌కి రిజిస్టర్లు చూయించలేదా? ఆయన అడగలేదా? అని ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాలం చెల్లిన మందులు.. రికార్డుల నిర్వహణపై డీఎంహెచ్‌వో ఆగ్రహం

ఫార్మసీని తనిఖీ చేసిన సమయంలో వివిధ రకాల మందులను డీఎంహెచ్‌వో పాల్వన్‌కు మార్ పరిశీలించారు. అందులో ఫోలిక్ యాసిడ్ మందులు కాలం చెల్లి ఉండటాన్ని చూసి అవాక్కయ్యారు. రిజిష్టర్లు అప్డేట్ చేయ కపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మందుల విషయమై విచారించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రవీంద్రయాదవ్‌ను ఆదే శించారు. రిజిష్టర్లను సీజ్ చేసి వెంటనే విచా రణ ప్రారంభించాలన్నారు. అవకతవలు జరి గినట్లు తేలితే క్రిమినల్ కేసులు నమోదు చేయి స్తామని ఆయన హెచ్చరించారు. డీఎంహె చ్‌వో వెంట డీపీహెచ్ఎన్‌వో చండీశ్వరి, మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఫార్మసీలో బయటపడిన కాలం చెల్లిన ఫోలిక్ యాసిడ్ మందులు

మళ్లీ పెద్దేముల్‌కు వచ్చేందుకు డాక్టర్ బుచ్చిబాబు ప్రయత్నాలు!

పెద్దేముల్ పీహెచ్‌సీలో రోగులకు సరైన వైద్య సేవలందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్ బుచ్చిబాబుపై డీఎంహెచ్‌వో బదిలీ వేటు వేసినప్పటికీ మళ్లీ పెద్దేముల్‌కు వచ్చేందుకు ప్రయత్నిస్తు న్నట్లు సమాచారం. పీహెచ్‌సీ సిబ్బంది విధులకు హాజరుకాకున్నా వారి వద్ద కమీ షన్లు తీసుకొని ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం అందించినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. అయిన ప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పైరవీతో మళ్లీ పెద్దే ముల్ పీహెచ్‌సీకి వచ్చేందుకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు విశ్వప్రయ త్నాలు చేస్తున్నట్లు స్థానికంగా చర్చించు కుంటున్నారు. అయితే పీహెచ్‌సీలో అందుబాటులో ఉండి సేవలందించే డాక్ట ర్లనే నియమించాలని మండల ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

గవర్నర్‌ను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు

ఆమనగల్లు, సెప్టెంబర్ 5 : హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు గోలి శ్రీనివాస్‌రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం వార్షిక నివే దికను అందజేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, గోవర్ధన్‌రెడ్డి, శారద, భారతి, జ్యోతి ఉన్నారు.

వాయిదా పడిన పరీక్షల తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: ఇటీవల కురిసిన భారీ వర్షాల నేప థ్యంలో ఓయూ పరిధిలో ఈనెల 2న నిర్వ హించాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. తిరిగి నిర్వ హించే తేదీలను నిర్ణయించినట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నాలుగో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షను ఈనెల 6న, ఎంసీఏ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షను ఈనెల 19న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం, పరీక్ష సమ యాల్లో ఎటువంటి మార్పు ఉండబోదని వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూడాలని తెలిపారు.

వ్యాధుల నియంత్రణలో 'ఆశ'లదే కీలక పాత్ర

- రంగారెడ్డి డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్‌రావు



శిక్షణ పొందిన ఆశ కార్యకర్తలతో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

రంగారెడ్డి, సెప్టెంబర్ 5(నమస్తే తెలం గాణ) : వ్యాధుల నియంత్రణలో ఆశా కార్య కర్తలదే కీలకపాత్ర అని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. కొత్తగా నియామకమైన ఆశ కార్య కర్తలకు గత ఎనిమిది రోజులుగా డీఎంహె చ్‌వో కార్యాలయంలో ఇస్తున్న శిక్షణ కార్య క్రమం గురువారం ముగిసింది. ఈ సంద ర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆశ కార్యకర్త లకు డీఎంహెచ్‌వో సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఆశ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్య టించి ముందుస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్లై డే-డ్రై డే వంటి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. మాతృ, శిశు మరణాలను తగ్గించే దుకు కృషి చేయాలన్నారు. గర్భవతులకు ఐరన్ మాత్రలను అందించి పోషకాహారం, ఆరోగ్యపరమైన విషయాల్లో అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడ టమే కాకుండా సాధారణ కాన్పులు జరిగేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో పీవోడీటీ డాక్టర్ బాలాజీ, డీపీహెచ్ఎన్‌వో విజయలక్ష్మి, సూప ర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు మరిచి.. హైడ్రామా!

- ప్రభుత్వ నిర్మాణాలను కూల్చడం పద్ధతి కాదు
- పెండింగ్ పనుల నిధులను వెంటనే విడుదల చేయాలి
- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల వారికి కష్టాలు
- మళ్లీ బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్న ప్రజలు
- గ్రంథాలయ సంస్థ వికారాబాద్ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్

తాండూరు, సెప్టెంబర్ 5: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మరిచి.. హైడ్రా పేరుతో హై డ్రామా.. మొదలు పెట్టిం దని గ్రంథాలయ సంస్థ వికారాబాద్ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్ ధ్వజమెత్తారు. గురు వారం తాండూరులో బీఆర్ఎస్ నాయకు లతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అసమర్థ పాలనతో రైతులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని అన్నారు. ఘన చరిత్ర కలిగిన హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో అల్లకల్లోలం సృష్టిస్తున్నా రని విమర్శించారు. జిల్లాల్లోనూ హైడ్రా అమలు చేస్తామనడం ఎంతవరకు సమంజస మని ఆయన ప్రశ్నించారు. గత కాంగ్రెస్ పాల నలోనే తాండూరు మున్సిపాలిటీ పరిధిలో పలు నిర్మాణాలకు అనుమతులిచ్చి ఇప్పుడు కూల్చే కుట్ర చేయడం విడ్డూరమన్నారు. ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకున్న కట్టా డాల వద్దకు వస్తే తరిమికొడతామని హెచ్చ రించారు. ప్రజలను ఇబ్బందిపెట్టకుండా పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రజా పాలన సాగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తాండూరు నియోజకవర్గంలో నిలిచిపో యిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. గత పదేండ్లలో బీఆ ర్ఎస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా పాలించి నట్లు ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు తాండూ రులో కక్ష పూరిత రాజకీయం చేయడం పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ అరాచకాలతో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఊరూరా బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింహులు, శ్రీనివాస్ చారి, రవిందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వీరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాజూగౌడ్, బీఆర్ఎస్ నాయకులు

బీఈడీ(స్పెషల్ ఎడ్యుకేషన్) రీవాల్యుయేషన్ దరఖాస్తుల గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: ఓయూ పరిధిలోని బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) పరీక్ష ఫలితాల రీవాల్యుయే షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడి గించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జా మినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకట నలో తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడు దల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాల నుకుంటే రూ.200 అపరాధ రుసుముతో కలిపి ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి ఈ నెల 11 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

బీఈడీ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 5: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలి పారు. బీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబా టులో ఉంచినట్లు పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోవాలి

- మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు

మాసబ్ చెరువు వద్ద మాట్లాడుతున్న చెరువు పరిరక్షణ సమితి నాయకులు

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 5: మున్సిపా లిటీలోని మాసబ్ చెరువు పరిధిలో ఎఫ్‌టీ ఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్ట డాలను గుర్తించి హైడ్రా చర్యలు తీసుకోవా లని చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం మాసబ్ చెరు వు వద్ద చెరువు పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ మాసబ్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో కొందరు అక్రమంగా లే అవుట్లు చేసి అమాయక ప్రజలకు స్థలాలు అమ్మారని అన్నారు. వారిపైనా, అనుమతు లిచ్చిన ఇరిగేషన్‌శాఖ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో చెరువు భూమిని కబ్జా చేసి నిర్మించిన అక్రమ కట్టడా లని తొలగించాలన్నారు. హైడ్రా అధికారులు దృష్టి సారించి మాసబ్ చెరువును కాపాడా లని వారు కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కల్యాణ్‌నాయక్, చెరువు పరిరక్షణ సమితి సభ్యులు బోసుపల్లి ప్రతాప్, మహేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, కిషన్, వంశీధర్‌రెడ్డి, కరుణాకర్, వీరేశం,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆల్గే బయోటెక్నాలజీపై ఐఐసీటీ పరిశోధనలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 5 (నమస్తే తెలం గాణ) : ఆల్గే బయోటెక్నాలజీపై ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవే త్తలు పరిశోధనలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఐఐసీటీ పరిశోధకులు నివేదిత సాహూ, డా. ఎస్ శ్రీధర్ బృందం చేసిన అధ్యయనాలను టైలర్, ఫ్రాన్సిస్ పబ్లికేషన్ మ్యాగజిన్ ప్రచురించింది.

ఐఐసీటీలో ఉద్యోగాలు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో పలు ఉద్యోగ అవకాశాలకు నోటిఫికేషన్ జారీ చేశారు. వాక్ ఇన్ విధా నంలో భర్తీ చేయనున్నారు. ఎమ్మెస్సీ, ఎం ఫార్మా, బీటెక్, బీటెక్ ఎన్విరాన్‌మెంట్ ఇంజి నీర్ పట్టభద్రులు అర్హులని, సెప్టెంబర్ 10న ఐఐసీటీ క్యాంపస్ ప్రాంగణంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సిందిగా అధి కారులు తెలిపారు. సీనియర్ ప్రాజెక్ట్ అసోసి యేట్, సైంటిఫిక్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు.

నిమ్స్‌లో ఎంహెచ్ఎం కోర్సు గడువు పెంపు

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 5 : నిమ్స్‌లో మాస్టర్స్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సు లో దరఖాస్తుకు గడువును పెంచినట్లు మెడి కల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనా రాయణ, కోర్సు అకాడమిక్ ఇన్‌చార్జి, లైజ నింగ్ అధికారి డాక్టర్ మార్త రమేశ్ తెలిపారు. గురువారం సూపరింటెండెంట్ ఆఫీస్‌లో మీ డియా సమావేశంలో వారు వివరాలు వెల్లడిం చారు. 2004లో ఎంహెచ్ఎం కోర్సును ప్రారంభించామని, వందలాది మంది కార్పొ రేట్ హాస్పిటల్స్, ఫార్మా, మెడికల్ టూరిజం, ఇన్సూరెన్స్ సంస్థల్లో సీఈవో, జీఎం, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. రెండున్నర సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ కోర్సు లో చేరేందుకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత చెంది ఉండాలని, ఈనెల 16 లోపు ఆన్‌లైన్‌లో, హార్డ్ కాపీస్‌తో 18న సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. హాల్ టికెట్లు అక్టోబర్ 3న అందుబాటులో ఉంటాయని, అదే నెల 9న ఎంట్రన్స్ టెస్ట్ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 3 , దివ్యాం గులకు 5 సంవత్సరాల సడలింపు ఉంటుంద న్నారు. జనరల్‌లో 40 శాతం, ఎస్సీ, ఎస్టీలు 30 శాతం మార్కులు వస్తే అర్హత సాధిస్తారని, రెండేండ్ల కోర్సుతో పాటు నిమ్స్‌లో ఆర్నెల్లు ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 31 నాటికి 30 ఏండ్లు దాటవద్ద న్నారు. వివరాలకు www. nimsedu.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

శంషాబాద్ విమానాశ్రయంలో..

నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం పట్టివేత

సిటీబ్యూరో, సెప్టెంబర్ 5 (నమస్తే తెలం గాణ): నిబంధనలకు విరుద్ధంగా గోవా నుంచి నగరానికి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం తరలిస్తున్న ఏడుగురిని రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకు న్నారు. నిందితుల వద్ద నుంచి రూ.12లక్షల విలువ చేసే 415 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. జగిత్యాలకు చెందిన పల్లెపు వెంక టేశ్, గుండాల శ్రావణ్, శ్రీరాం, కరీంనగర్‌కు చెందిన మెట్టపల్లి రామకృష్ణ, సిద్దిపేటకు చెందిన చల్లారపు రాజిరెడ్డి, సరూర్‌నగర్‌కు చెందిన రఘుగౌడ్, మంచిర్యాలకు చెందిన కె.హరీశ్ యాదవ్‌తోపాటు మరికొంత మంది కలిసి తరచూ విమానాల్లో గోవా వెళ్లి, అక్కడి నుంచి ఖరీదైన మద్యం కొనుగోలు చేసి నగ రానికి తరలిస్తున్నారు. ఆబ్కారీ నిబంధనల ప్రకారం ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మద్యం తరలించడం నేరం. అయితే, నింది తులు గోవాలో తక్కువ ధరకు కొనుగోలు చేసిన మద్యాన్ని నగరానికి తరలించి.. ఎక్కువ ధరలకు విక్రయిస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ఈ మేరకు సమా చారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గోవా నుంచి శంషాబాద్‌కు వచ్చే విమానాలపై నిఘా పెట్టారు. బుధవారం గోవా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చే విమానాల్లో పెద్ద ఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం తరలిస్తున్నట్లు ముందుగానే తెలుసు కున్న అధికారులు..పక్కా ప్రణాళికతో ఎయిర్ పోర్ట్ అధికారుల సహాయం తీసుకుని రాత్రి 10 గంటల నుంచి గురువారం తెల్లవారు జాము 3 గంటల వరకు మూడు విమానాల్లో అక్రమంగా మద్యం తీసుకొచ్చిన ఏడుగురిపై కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ.12 లక్షల విలువచేసే 415 మద్యం బాటి ళ్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచా రణ నిమిత్తం కేసును శంషాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించారు. ఆబ్కారీ ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి, డీసీ పి.దశరథ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ ఆధ్వ ర్యంలో జరిపిన ఈ దాడుల్లో ఎస్‌టీఎఫ్ ఇన్ స్పెక్టర్ సుభాష్, చందర్‌రావు, చంద్రశేఖర్, డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ పాల్గొన్నారు.

చండీగర్ నుంచి..

చండీగర్ నుంచి నగరానికి అక్రమంగా నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని ముషీరాబాద్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ. 3.85లక్షల విలువ చేసే 72 మద్యం బాటి ళ్లను సీజ్ చేశారు. ముషీరాబాద్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ కథనం ప్రకారం.. రాజేంద్ర నగర్‌లోని అత్తాపూర్‌కు చెందిన గోపాల్ అగ ర్వాల్ చండీగర్‌లో తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి, నగరానికి తరలిస్తాడు. అనం తరం ఆ మద్యాన్ని రెట్టింపు ధరకు విక్ర యిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇందులో భాగంగానే చండీగర్‌లో రూ.1.32 లక్షలతో వివిధ రకాల బ్రాండ్‌లకు చెందిన 72 మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి, ఒక వాహనంలో నగరానికి తరలించాడు. గురువారం మధ్యాహ్నం ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లోని మెట్రో స్టేషన్ వద్దకు చేరుకున్న నిందితుడు.. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని మరో వాహనం లోకి మారుస్తున్నట్లు సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ తన బృందంతో కలిసి గోపాల్ అగ ర్వాల్ వాహనాన్ని తనిఖీ చేశాడు. అందులో నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లు లభిం చాయి. దీంతో నిందితుడిని అదుపులోకి తీసు కుని అతడి వద్ద నుంచి రూ.3.85లక్షల విలువ చేసే 72 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

నిమజ్జన ఏర్పాట్లలో లోటుపాట్లు ఉండొద్దు

- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 5 (నమస్తే తెలం గాణ) : గణేశ్ నిమజ్జన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని, అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సంబంధిత అధి కారులను ఆదేశించారు. గురువారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డితో కలిసి ఎల్బీ నగర్ జోన్‌లో పర్యటించి చెరువులు, బేబీ పాండ్స్ ఏర్పా ట్లను పరిశీలించారు. ఎల్బీ నగర్ జోన్‌లో కాప్రా చెరువు, బేబీ పాండ్, చర్లపల్లి చెరువు బేబీ పాండ్, నల్ల చెరువు బేబీ పాండ్, నాగోల్ చెరువు బేబీ పాండ్, మన్సూరాబాద్ పెద్ద చెరువు బేబీ పాండ్, సరూర్ నగర్ ట్యాంక్ బండ్‌ను పరిశీలించి నిమజ్జన ఏర్పాట్లపై అధి కారులకు పలు సూచనలు చేశారు. ఏర్పా ట్లలో అలసత్వం వహించవద్దని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంద